సంపుటి - 5 జనవరి - 2022 సంచిక-7

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం........................................3

దేవుని పరిరక్షణ ........................................6

ఏంజెల్స్ కార్నర్........................................8

బైబిల్ దర్శనం ........................................9

పునీత ఫ్రాన్సీస్ జేవియర్ (శౌరి) ..............................12

శుభవచనం బైబిల్ క్విజ్..............................15

ఇంద్రధనుస్సు........................................17

యువస్పందన........................................18

బైబిల్ దృశ్యమాలిక..............................20

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు..........................23













**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**



**సంపాదక వర్గం**

| | |
|---|---|
| ఫాదర్ సిజో | ఫాదర్ ప్రిన్స్ |
| సిస్టర్ హృదయ ASMI | సిస్టర్ క్రిస్టీన CMC |
| Mr. M. సత్యం | Mr. J. లూర్దు స్వామి |
| Mrs. K. శ్రీలత | Mr. కిరణ్ కుమార్ రెడ్డి |

**టైపింగ్ సహకారం** – D. ప్రిన్సి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
మంచిర్యాల- 504 208
మంచిర్యాల జిల్లా
తెలంగాణ

**Cell: 09398764408**

**Email ID - jeevaswarammagazineadb@gmail.com**

**Jeevaswaram**
**Bishop’s House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

"నీ దేవుడను, ప్రభుడనైన నేను నీకు బలమును
ఒసగుదును. నీవు భయపడకుము.
నేను నిన్నాదుకొందును. అని నీతో చెప్పుచున్నాను.
నేను నీ కుడిచేతిని పట్టుకొందును"
(యెషయా 41,13)

దయచేసి గమనించండి...

**శుభవచనం బైబిల్ క్విజ్**
**వార్షిక ఫలితాలు ఫిబ్రవరి నెల**
**జీవస్వరం మాస పత్రిక సంచికలో**
**ప్రచురించబడుతుంది.**

# తండ్రి గారి సందేశం....



## ఎఫాతా ధ్యానకేంద్రం - దేవుడు మన మేత్రాసనంలో చేసిన గొప్ప అద్భుతం

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

**"ప్రభువు తన ప్రజలతో ఇట్లనెను. మీరు మీ చుట్టుపట్లగల జాతులకు పరిశీలించి చూడుడు. మీరు చూచిన దానివలన మీకాశ్చర్యము కలుగును. నేనిపుడొక కార్యమును చేయబోవుచున్నాను. దానిని గూర్చి వినినపుడు మీరు నమ్మజాలరు" (హబక్కూకు 1,5).**

యావే దేవుడు దర్శనములో హబక్కూకు ప్రవక్తకు తెలియచేసినట్లు అందరికి ఆశ్చర్యము కలిగించే ఒక గొప్ప కార్యము ప్రభువు మన మేత్రాసనంలో ఈ నెల ఆరవ తేదీన చేశారు. ఊహలకందని దీవెనలతో మనల్ని దీవించిన ప్రభువు, ఎఫాతా ధ్యానకేంద్రాన్ని తయారుచేసి మన చేతికి అప్పగించారు. నాతో పాటు మీరందరు ఎన్నాళ్లుగా ఎదురుచూచిన రోజు ఇది. ఈ రోజు కోసం ఎన్నెన్నో కలలు మనం కన్నాము. వాస్తవానికి ఇక్కడ నెరవేరినది మన కలలు మాత్రం కాదు. మనం ఈ ధ్యానకేంద్రము గూర్చి ఊహించే ముందు, కలలు కనని ముందు ప్రభువు దీనిని మనసులో రూపొందించారని నేను నమ్ముచున్నాను. ఈ ధ్యానకేంద్ర నిర్మాణము ఆయన ముందుండి నడిపించారు. ఇది ప్రభువు మన మధ్యలో చేసిన గొప్ప అద్భుతం.

యేసు ప్రభు తన బహిరంగ జీవితాన్ని ప్రారంభించినప్పుడు ఈ విధముగా పలికారు, "ప్రభువు ఆత్మ నాపై ఉన్నది. పేదలకు సువార్తను బోధించుటకై ఆయన నన్ను అభిషేకించెను" (లూకా 4,18).

యేసు ప్రభువుపై దిగివచ్చిన ఆత్మ మన మేత్రాసనంపై ప్రత్యేకంగా ఎఫాతా ధ్యానకేంద్రంపై దిగివచ్చి ఉంది. ప్రభువు ఆత్మశక్తి వలన ఈ ప్రాంతంలో మనం సువార్తను ప్రకటించాలి. సువార్తను ప్రకటించడం పిఠాధిపతులకు, గురువులకు, మఠకన్యలకు మాత్రం అప్పగించబడిన బాధ్యత అని మనం అనుకోకూడదు. సువార్తను ప్రకటించే అధికారం లేదా బాధ్యత ఒక్కరికి లభించేది అంకిత జీవితం ద్వారా కాదు, జ్ఞానస్నానం ద్వారానే. కాబట్టి సువార్త వినిన వారందరు, జ్ఞానస్నానం పొంది జీవపు గుర్తుచే ముద్రింపబడిన వారందరు సువార్తీకులే. ఎఫాతా ధ్యానకేంద్రం ప్రారంభముతో మన గురుపీఠ చరిత్ర మరో ముఖ్యమైన మలుపు తిరుగుతుంది. ఈ ప్రాంగణంలో సువార్తను ప్రకటించడానికి మనమందరం కంకణం కట్టుకొని పూనుకోవాలి. మనమందరం కలిసి ఇక్కడ ఉన్న ప్రజలందరికి సువార్తను ప్రకటించాలి.

అపోస్తలుల కార్యములో చాలా చోట్ల మొట్టమొదటిగా సువార్త ప్రచారం చేసినది అపోస్తలులు కాదు, కాని సాధారణ క్రైస్తవులని అపోస్తలుల కార్యములు 8,1-5 వరకు చదివితే మనం గ్రహించవచ్చు. అపోస్తలుల కార్యము 8,1వ వాక్యంలో యెరూషలేములోని సంఘము క్రూరమైన హింసలకు గురిఅవ్వడంతో సమరియ ప్రాంతపు నలుమూలలకు చెల్లచెదరై పోయినట్లు రాసియుంది.

వాస్తవానికి ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని వారు వెళ్ళిపోయారు. కాని వారు చేరుకున్న చోట వారు దాగి ఉండలేదు, నోరు మూసుకొని బ్రతుకలేదు. వారు వెళ్ళిన చోటెల్ల సువార్తను ప్రకటించారు. అపోస్తలుల కార్యములు 8,4వ వాక్యంలో "చెల్లచెదరై పోయిన వారు సువార్తను ఎల్లెఎడల బోధించుచుండిరి" అని మనం చదువవచ్చు. ప్రియమైన అదిలాబాద్ గురుపీఠ దైవ ప్రజలారా, మీరు కూడా సువార్తీకులే. మనమందరం కలిసి ఈ ప్రాంతంలో దేవుని రాజ్యమును స్థాపించాలి.

లూకా సువార్త 2,10వ వచనంలో దేవదూత గొఱ్ఱెల కాపరులతో చెప్పిన సంగతి మనం చదువుతున్నాము "మీరు భయపడవలదు. సమస్త ప్రజలకు పరమానందము కలిగించు శుభ సమాచారమును మీకు వినిపించెదను". మానవులందరికి సంతోషము కలిగించు శుభ సమాచారము దావీదు నగరంలో యేసు ప్రభుని పుట్టుక అని సువార్త మనల్ని బోధిస్తుంది. రక్షకుని పుట్టుక మనకు ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుంది. కానీ, ఈ శుభ సమచారమును ఇప్పటి వరకు వినని వారు చాలా మంది ఉన్నారు. వారందరికి సువార్త అందించడం మన బాధ్యత. పునీత పౌలు గారు రోమీయులకు వ్రాసిన లేఖ 10,14-17 వాక్యలలో సెలవిస్తున్నారు. "మీరు ప్రసంగించకపోతే వారెట్ల ఆలకిస్తారు. ఆలకించకపోతే, వాళ్ళు ఎలా విశ్వసిస్తారు? విశ్వాసం వినుటవలన కలుగుతుంది. వినుట క్రీస్తును గూర్చిన ప్రసంగం వలన కలుగుతుంది". కాబట్టి మన ప్రాంతంలో ఇంకా యేసుక్రీస్తు పుట్టిన సంగతి కూడా తెలియని వాళ్ళు చాలా మంది ఉన్నారంటే, దేవుని వాక్యం వినని వాళ్ళు చాలా మంది ఉన్నారంటే అది మన అందరి బాధ్యతగా మనం భావించాలి.

కాబట్టి, ఒక మేత్రాసనంగా మనమందరం కలిసి కట్టుగా సువార్త ప్రచారం కోసం కృషి చేయాలి. అందుకోసమే దేవుడు ఈ ఎఫాతా ధ్యానకేంద్రమనే గొప్ప బహుమానాన్ని మనకు అందించారు. దేవుడు తన ప్రణాళికతో ఏర్పాటు చేసిన ఈ ధ్యానకేంద్రాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. ప్రియమైన సహోదరీ సహోదరులారా, మీరందరూ ఈ ధ్యానకేంద్రానికి తరలివచ్చి దేవుని వాక్యమును చదివి, ఆలకించి, పఠించి, ధ్యానించి, సువార్తీకులుగా మారాలి. మన ప్రాంతములో సువార్త ప్రచారాన్ని బలోపేతం చేయడానికి దేవుడు ఈ ధ్యానకేంద్రాన్ని వాడుకోవాలని మనమందరం కలిసి ప్రార్థిద్ధాం. అదేవిధంగా మనవంతు మనం కూడా కృషి చేద్దాం.

"ఎవరును ఎప్పుడును దేవుని చూడలేదు" (యెహాను 1,18). ఈ వాక్యమును గమనించినట్లయితే, యేసు ప్రభువు పుట్టుక మానవులందరిని బాధించిన సమస్య యొక్క పరిష్కారమని మనం అర్థం చేసుకోవచ్చు. ఎరుగని దేవునిలో విశ్వసించడం, కనపడని దేవునితో ప్రార్థించడం చాలా బాధకరంగా ఉన్న రోజులలో తండ్రి దేవుని వక్షస్థలమున ఉన్న జనితైక కుమారుడు ఈ లోకములో అవతరించి ఆ సమస్యను పరిష్కరించారు. క్రీస్తు అదృశ్యుడై ఉన్న దేవుని ప్రత్యక్ష రూపమని పునీత పౌలు గారు బోధిస్తున్నారు (కొలొస్సీ 1,15). యోహాను సువార్తలో "నన్ను చూచిన వాడు నా తండ్రిని చూచియున్నాడు" అని యేసు ప్రభు అంటున్నారు (యోహాను 14,9). దేవుడు అదృశ్యుడే కానీ, ఆ దేవునికి ఒక ప్రత్యక్ష రూపమున్నది. ఆ రూపమే యేసు ప్రభువు. తన మాటల ద్వారా, చేతల ద్వారా ఆ అదృశ్యుడైన దేవుని ఈ లోకానికి యేసు ప్రభువు చూపించారు. సాక్షాత్కార కాలములో ఉండి

ఈ విషయాన్ని మనం ధ్యానించుకుంటున్నాము. తండ్రి దేవున్ని క్రీస్తు ప్రభువులో మనం చూడవచ్చు. ఆ క్రీస్తు ప్రభువు లోకాంత్యము వరకు సర్వదా మనతో ఉంటాడని వాగ్దానం ఇచ్చియున్నారు (మత్తయి 28,20). మన మధ్య ఉన్న యేసు ప్రభుని మనం ప్రకటించాలి. యేసు ప్రభువు తన జీవితము ద్వారా తండ్రిని తెలియపరచినట్లు ఈ ప్రాంతములో ఉన్న వారికి దేవుని తెలియపరచే వారలుగా మనం మారాలి. యేసు ప్రభువు మన జీవితాన్ని వెలిగించినట్లు ఇతరుల జీవితాలను సువార్తతో మనం వెలిగించాలి. "ప్రజలు మీ సత్కార్యములను చూచి పరలోకమందున్న మీ తండ్రిని సన్నుతించుటకు మీ వెలుగును వారియెదుట ప్రకాశింపనిందు" (మత్తయి 5,16) అను వాక్యము మనల్ని నడిపించును గాక!

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి

**బిషప్ ప్రిన్స్ అంతోని**

ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు

**"ప్రభువు మంచివాడు. అతడు తన ప్రజలను ఆపదల నుండి కాపాడును. తనను నమ్ము వారిని ఆదుకొనును"**

(నహూము 1,7)





# దేవుని పరిరక్షణ

1. "నేను ఫరోరాజు హృదయమును కఠినము చేయుదును. అతడు వారిని వెంటాడును. ఫరోరాజును అతని సైన్యమును చిందరవందర చేసి నేను కీర్తి తెచ్చుకొందును. ఐగుప్తు దేశీయులు నేనే ప్రభుడనని గుర్తింతురు" (నిర్గమ 14,4)

2. "మొదట పెండ్లియాడినవాడు ఆమెను మరల స్వీకరింపరాదు. ఆమె అపవిత్రురాలైనది. అట్టి వివాహమును ప్రభువు అసహ్యించుకొనును. దానిద్వారా మీరు ప్రభువు మీకీయనున్న దేశమునకు పాపము సోకునట్లు చేయుదురు" (ద్వితీ 24,4)

3. "సున్నతి సంస్కారము లేని ఈ ఫిలిస్తీయుల దండుకాపరుల మీద పడుదము రమ్ము. ప్రభువు మనకు మేలు చేయవచ్చును. కొలది మందివలనైనను లేక అనేకులవలనైనను మనలను రక్షింప యావేకు అడ్డుకాజాలదు గదా!" (1 సమూవేలు 14,6)

4. "అతడే నా దుర్గము కనుక నేనతని దాపుసొచ్చెదను. అతడే నా డాలు, నా ప్రాపు, నన్ను కాచి కాపాడు రక్షణ దుర్గము. యావే శత్రువుల నుండి నన్ను కాపాడును" (2 సమూవేలు 22,3)

5. "ఇవి అన్నియు తెలిసిన మనము ఏమందుము? దేవుడు మన పక్షమున ఉన్నచో ఇక మనకు విరోధి ఎవడు?" (రోమీ 8,31)

6. "దరిద్రుడు ప్రభువునకు మొరపెట్టగా ఆయన వినును. సకల క్లేశముల నుండియు అతనిని కాపాడును" (కీర్తన 34,6

7. "అతడు ఆకసము నుండి నా మొర విని నన్ను కాపాడునుగాక! నా మీదికి ఎత్తి వచ్చువారిని అడ్డగించును గాక! తన కరుణను విశ్వసనీయతను నా చెంతకు పంపునుగాక!" (కీర్తన 57,3)

8. “నీ దాపున వేయి మంది పడినను నీ కుడిప్రక్కన పదివేలమంది పడినను నీకు ఏ అపాయమును కలుగదు” (కీర్తన 91,7)

9. ‘‘ప్రభువు దివ్యనామము కోటవంటిది. పుణ్యపురుషులు దానిలోనికి ప్రవేశించి రక్షణము బడయుదురు. ధనవంతులు మాత్రము తమ సంపద తమను ఉన్నతమైన ప్రాకారమువలె సంరక్షించునని భ్రాంతిపడుదురు” (సామెతలు 18,10)

10. “లోకమునకు భయపడువాడు చేటు తెచ్చుకొనును. ప్రభువును నమ్మినవాడు సురక్షితముగా మనును” (సామెతలు 29,25)

11. “ప్రభువు మంచివాడు. అతడు తన ప్రజలను ఆపదల నుండి కాపాడును. తనను నమ్ము వారిని ఆదుకొనును” (నహూము 1,7)

12. “నీ దేవుడైన ప్రభువు నీ నడుమనున్నాడు. ఆయన బలము వలన నీకు విజయము కలుగును. ఆయన నిన్ను గాంచి ఆనందించును. ప్రేమతో నీకు నూత్నజీవమును ఒసగును. నిన్ను తలంచుకొని సంతసముతో పాటలు పాడును” (జెఫన్యా 3,17)

13.“ధైర్యముతో మనము ప్రభువు నాతోడు నీడ, నేను భయపడను! మానవుడు నన్ను ఏమి చేయగలడు?” అని పలుకుదము (హెబ్రీ 13,6)

14. “పుణ్యపురుషుని చాలా ఆపదలు చుట్టుముట్టును. కాని ఆ విపత్తులన్నిటినుండి ప్రభువు అతనిని రక్షించును” (కీర్తన 34,19)

15. “ఆకాశమున సంచరించు పక్షులను తిలకింపుడు. అవి విత్తనములను నాటుటలేదు. నూర్పిడులు చేయుటలేదు. అయినను పరలోకమందున్న మీ తండ్రి వానిని పోషించుచున్నాడు. పక్షుల కంటె మీరు విలువైన వారు కారా?” (మత్తయి 6,26)

16. “దేవుని ప్రేమించు వారికి, అనగా ఆయన ఉద్దేశానుసారము పిలువబడినవారికి, అన్నియును మంచికే సమకూరునట్లు దేవుడు చేయునని మనకు తెలియును” (రోమీ 8,28)

17. “మీరు మాత్రము ప్రభువు మీద తిరుగబడ వలదు. ఆ దేశప్రజలకు భయపడవలదు. వారిని మనము అవలీలగా జయింపవచ్చును. ఆ ప్రజల రక్షణ వారి నుండి తొలగిపోయినది. ఏలయన, ప్రభువు మనకు అండగా ఉండును. కనుక మీరు భయపడనక్కరలేదు” (సంఖ్యా 14,9)

18. “వారు నీతో పోరాడుదురు కాని నీ మీద విజయము సాధింపజాలరు. నేను నీకు తోడుగా నుండి నిన్ను కాపాడుదును. ఇది ప్రభుడనైన నా వాక్కు”

(యిర్మీయా 1,19)

19. “నీ దేవుడను, ప్రభుడనైన నేను నీకు బలమును ఒసగుదును. నీవు భయపడకుము. నేను నిన్నాదుకొందును. అని నీతో చెప్పుచున్నాను. నేను నీ కుడిచేతిని పట్టుకొందును” (యెషయా 41,13)

20. ఈ హింసల వలన మీలో ఏ ఒక్కరును వెనుదిరుగ రాదని మిమ్ము బలపరచుటకును, మీ విశ్వాసమునకు తోడ్పడుటకును అతనిని పంపితిమి. ఇట్టి శ్రమలు అనుభవించుట కొరకే మనము దేవునిచే ఎన్నిక చేయబడితిమని మీకు తెలియును” (1 తెస్సలోని 3,3)





# "పిల్లలూ! యేసయ్య మిమ్మలను పిలుస్తున్నాడు"

**"కనుక మీరు వెళ్ళి, సకల జాతి జనులకు పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున జ్ఞానమొసగుచు, వారిని నా శిష్యులను చేయుడు. నేను మీకు ఆజ్ఞాపించిన దంతయు వారు ఆచరింప బోధింపుడు. ఇదిగో లోకాంతము వరకు సర్వదా నేను మీతో ఉందును" (మత్తయి 28,19-20)**

**ప్రియమైన చిన్ని బిడ్డలారా!**

నూతన సంవత్సరం 2022ను ప్రారంభిస్తున్నప్పుడు యేసయ్య మన పట్టణములను, గ్రామాలను ఇనుప కవాటములతోను, ఇత్తడి కవాటములతోను సురక్షితములగుగాక అని దీవిస్తున్నారు. ఈ సంవత్సరములో మనం పొందిన విలువైన బహుమానం ఎఫాతా ధ్యానకేంద్రము అతి పవిత్రమైన సుందరమైన దైవాలయం యేసయ్య మనకిచ్చింది సకల జాతి జనులకు యేసయ్యను గురించి ప్రకటించ దానికి, ప్రకటించాలంటే మనం పటించాలి.

వాక్యె మన మధ్య ఇమ్మానువేలు దేవుడు మనల్ని ప్రేమిస్తున్నారని ఆయన మన రక్షణార్థం మరణించారని, మనతో లోకాంతం వరకు సర్వదా ఉంటారన్న నిజాన్ని సత్యాన్ని మనం అందరికి చెప్పాలి. మనం చిన్న వాళ్ళం కాబట్టి మనతో చదువుకుంటున్న వారికి మనతో ఆడుకుంటానికి వచ్చే వారికి యేసయ్య ప్రేమను మన చిన్న చిన్న మంచి పనుల ద్వారా మంచి మాటల ద్వారా మనం చెబుతాం. ఈ నిజాన్ని అర్థం చేసుకొని విధంగా అందరు నిత్య సంతోషాన్ని సమాధానాన్ని పొందటానికి రోజు కనీసం ఒక్కరికైన యేసయ్య నిన్ను ప్రేమిస్తున్నాడని చెబుదాం. యేసయ్య రాజ్యాన్ని వ్యాప్తి చేసే యోదులుగా బాలయేసు సైన్యంగా ఈ సంవత్సరం అంతా పని చేద్దాం. వెళదాం! పంపిదాం. అనేక మంది యేసయ్యను అనుభవించి ఆశీర్వదింపబడలని ఇనుపకవాటములుగా ఇత్తడి కవాటములుగా మారుదాం. ఆశీర్వాదకరంగా ఈ నూతన సంవత్సరం సాగాలని ప్రార్థిద్దాం. ఆమెన్.





# క్రీస్తు మరణోత్థానాలు
# మత్తయి 26-28 అధ్యాయాలు

**8. పేతురు బొంకు :** పేతురు పై న్యాయపీఠం ఎదుటనే భయంవల్ల, విశ్వాసం లేకపోవడంవల్లా తాను క్రీస్తుని ఎరుగనని ముమ్మారు బొంకాడు. క్రీస్తు ధైర్యంగా నేను మెస్సీయానని ప్రకటించాడు. కాని పేతురికి ఈ ధైర్యం లేదు. ఐనా అతడు తర్వాత పశ్చాత్తాపపడి తన పాపానికి పరిహారం చేసికొన్నాడు. ఈ సంఘటనలన్నీ గురువారం జరిగాయి.

**9. యూదా దుర్మరణం :** ఇవి శుక్రవారం జరిగిన సంఘటనలు. పేతురు తన తప్పుకు ఆశాభావంతో పశ్చాత్తాపపడి క్రీస్తు నుండి మన్నింపు పొందాడు. కాని యూదా నిరాశతో ఆత్మహత్య చేసుకొన్నాడు. అతని దుర్మరణం కూడా తండ్రి రక్షణ ప్రణాళికకు ఉపకరించింది. క్రీస్తు సిలువను వ్యర్థం చేసేంత పెద్ద పాపం మనవేమీ చేయలేం. కనుక ఏనాడు మనపాపాలకు నిరాశ చెందకూడదు.

**10. పిలాతు తీర్పు :** యూద నాయకులు శుక్రవారం ఉదయం క్రీస్తుని రాష్ట్ర పాలకలుడైన పిలాతునికి అప్పగించారు. క్రీస్తుని చంపించే అధికారం వారికి లేదు. పిలాతుకి క్రీస్తు నిర్దోషి అని తెలుసు. అతన్ని వదలిపెట్టాలని కూడ కోరుకొన్నాడు. ద్రోహియైన బర్నబాను శిక్షించి క్రీస్తుని వదిలిపెట్టాలని తనలోతాను నిశ్చయించుకొన్నాడు. కాని యూదులు క్రీస్తుని సిలువవేసి, బర్నబానే విడుదల చేయమని ఒత్తిడి తెచ్చారు. వారు రోముకు పిర్యాదు చేస్తారని భయపడి పిలాతు క్రీస్తుకి సిలువ దండనం విధించాడు. అతని భార్య క్రీస్తు తరుపున విన్నపంజేసిందిగాని అది ఫలించలేదు.

**11. సిలువపై యేసు :** సిలువపై వ్రేలాడే క్రీస్తుని విరోధులు దూషించారు. నీవు దేవుఇ కుమారుడువైతే నీ శక్తిని ప్రదర్శించి క్రిందికి దిగిరమ్మని సవాలు చేసారు. కాని క్రీస్తు తాను తండ్రికి విధేయుడై సిలువపై చనిపోవాలని కోరుకొన్నాడు.

యేసు “నా దేవా! నన్నెందుకు చేయివిడిచావని పెద్దగా కేకపెట్టి మరణించాడు. సిలువపై అతడు పలికిన ఈ వాక్యం 22,2 లోనిది. ప్రభువు ఈ వాక్యాన్ని జపిస్తూనే మరణించాడు. క్రీస్తు కేక నిరాశను సూచించదు. నమ్మకాన్ని తెలియజేస్తుంది. అతని విజయనాదాన్ని సూచిస్తుంది. అతడు తండ్రి ఆజ్ఞకు విధేయుడై సిలువపై మరణించాడు. తండ్రి తనకు అప్పజెప్పిన పనిని ముగించాడు. అదే అతని విజయం.

క్రీస్తు మరణించినపుడు అద్భుత సంఘటనలు జరిగాయి. దేవాలయ తెరచినిగింది. ఇది దేవళం ధ్వంసమౌతుంది అనడానికి సూచనం. జనులు సమాధుల్లో నుండి లేచారు. ఇది క్రీస్తు ఉత్థానానికీ, లోకాంతంలో నరులందరు ఉత్థానమౌతారు అనడానికి సూచనం. శతాధిపతి రోమను సైనికులు క్రీస్తు శిష్యులు ఔతారనడానికి నిదర్శనం. క్రీస్తు మరణం అందరికీ రక్షణను ప్రసాదిస్తుంది.

**12. ప్రభువు భూస్థాపనం :** అరిమత్తయియ యోసేపు విశ్వసనీయుడైన శిష్యుడు. అతడు ధైర్యంతో క్రీస్తు దేహాన్నీ తీసికొనివెళ్ళి తన కొరకు తొలిపించుకొన్న సమాధిలో భూస్థాపనం చేయించాడు. పుణ్యస్త్రీలు ఆ సమాధి స్థలాన్ని గుర్తుపెట్టుకొన్నారు. ఇంతవరకు శుక్రవారం జరిగిన సంఘటనలు. శిష్యులు క్రీస్తు దేహాన్ని దొంగిలించుకొనిపోయి అతడు మూడవనాడు లేచాడని పుకార్లు పుట్టిస్తారేమోనన్న అనుమానంతో యూదనాయకులు సమాధికి ముద్రవేసి కాపు పెట్టించారు. ఇది శనివారం జరిగింది.

**ఉత్థానం :** ప్రభువు ఆదివారం వేకువజామున ఉత్థితుడయ్యాడు. దీనికి మగ్దల మరియ, వేరొక మరియ సాక్షులు. అప్పుడు భూకంపం కలిగింది. అది సమాధిని తెరవడానికే. దేవదూత దర్శనమిచ్చి క్రీస్తు ఉత్థితుడు అయ్యాడని శిష్యులతో చెప్పాడు. వారు ఆ సంగతిని శిష్యులకు తెలియజేయాలని కూడా చెప్పాడు. యథార్థంగా క్రీస్తు ఉత్థానాన్ని ఎవరూ కంటితో చూడలేదు. శిష్యులు ఉత్థాన క్రీస్తుని మాత్రమే చూచారు. దేవదూత ఆజ్ఞ ప్రకారం పుణ్యస్త్రీలు శిష్యుల దగ్గరికి వెళ్తూండగా ఉత్థాన క్రీస్తు వాళ్ళకు దర్శనమిచ్చి వారిని శిష్యుల దగ్గరికి పంపాడు. వారు అతని పాదాలు తాకిచూచి అతని ఉత్థానానికి సాక్షులయ్యారు.

ఇది ఇలా ఉండగా కావలివారు వెళ్ళి జరిగిన సంగతులను ప్రధానార్చకులకు తెలియజేసారు. వారు ఆ బంటులకు లంచమిచ్చి, మేము నిద్రిస్తుండగా క్రీస్తు శిష్యులు వచ్చి అతని దేహాన్ని ఎత్తుకొనిపోయారని మీరు పుకార్లు పుట్టించండి అని చెప్పారు. పూర్వం యూదాలాగే ఇప్పుడు ఈ కావలివారు కూడా డబ్బుకి ఆశపడి వదంతులు పుట్టించారు.

**అంతిమ సందేశం : 28,16-20**

ఈ భాగం క్రీస్తు తిరుసభలో నెలకొని ఉన్నాడని తెలియజేస్తుంది. లూకా సువిశేషంలో క్రీస్తు మోక్షారోహణమై స్వర్గానికి వెళ్ళిపోతాడు. కాని మత్తయి గ్రంథంలో అతడు తిరుసభలోనే ఉండిపోతాడు. క్రీస్తు సందేశం ప్రకారం శిష్యులు గలిలయకు వెళ్ళారు. ఎందుకు? మొదట క్రీస్తు బోధలు ఆరంభమైంది అక్కడే. వారు క్రీస్తుని ఆరాధించారు. కాని కొందరు సందేహించారు. ఈ యల్ప విశ్వాసం నరుల్లో లోకాంతం వరకు ఉంటుంది.

క్రీస్తు కడపటి మాటల్లో మూడంశాలు ఉన్నాయి. మొదటిది, తండ్రి అతనికి ఇహపరాల మీద కూడా సర్వాధికారమిచ్చాడు. ఈ అధికారం ప్రధానంగా

దివ్యశ్రుతే. క్రీస్తు మనకు తండ్రిని తెలియజేసేవాడు. ఈ అధికారం అతనికి మరణోత్థానాల ద్వారానే లభించింది. అతడు లోకపాలకుడు - దాని 7,14.

రెండవది, శిష్యులు మూడు పనులు చేయాలి. 1. వారు సకల జాతి జనులను క్రీస్తు శిష్యులనుగా చేయాలి. 2. నరులు పిత పుత్ర పవిత్రాత్మల పేరు మీదిగా జ్ఞానస్నానం పొంది దైవ కుటుంబంలోకి ప్రవేశించాలి. యోహాను జ్ఞానస్నానం చెల్లదు. 3. శిష్యులు క్రీస్తు ఉపదేశాలను జనులకు బోధించాలి. ఈ బోధలను ఈ సువిశేషం ఐదు పెద్ద ఉపన్యాసాలలో పొందుపరిచింది.

పూర్వం ప్రభువు శిష్యులను యూదులవద్దకే వెళ్ళమన్నాడు 10,5-6. కాని ఇప్పుడు వారు సకల జాతి జనుల వద్దకు వెళ్ళి వారికి బోధించాలి. వారు బోధించేది మోషే ధర్మశాస్త్రంగాదు, క్రీస్తు బోధలు. వారు క్రీస్తు అధికారంతోనే బోధించాలి. ఇకమీదట నరులు సున్నతి ద్వారాగాక, జ్ఞానస్నానం ద్వారా దేవుని ప్రజలౌతారు.

మూడవది, లోకాంతవరకు క్రీస్తు తిరుసభలో నెలకొనిఉండి దాన్ని నడిపిస్తూంటాడు. అతని రెండవ రాకడ ఉత్థానంతో ప్రారంభమై యుగాంతం వరకు కొనసాగుతుంది. అతడు తిరుసభలో నెలకొని ఉండి పూర్వం యావే ప్రవక్తలను పంపినట్లుగా శిష్యులను వేదబోధకు పంపుతుంటాడు. క్రీస్తు ఇమ్మానువేలు. అనగా మనతో ఉండేవాడు. అతడు తమతో ఉంటాడు కనుక శిష్యులు భయపడనక్కరలేదు.

16-20 వచనాలు ఈ సువిశేషానికి పునాది. ఈ గ్రంథం సారమంతా ఈ ఐదు వచనాల్లో ఇమిడి ఉంది.

**అధ్యాత్మిక సూత్రాలు**

1. క్రీస్తు ఇమ్మానువేలు-1,22. అతడు తిరుసభలో వసిస్తుంటాడు-28,20. ఆ సభకు, అనగా క్రైస్తవ సమాజానికి ప్రేరణం పుట్టించి దాన్ని దైవమార్గంలో నడిపిస్తుంటాడు. అతడు తిరుసభ అనే పడవను ఏనాటికీ మునగనీయడు-8,26. కనుక శిష్యులు ఉత్థాన క్రీస్తుని నమ్మి ధైర్యంగా పనికి పూనుకోవాలి. నేడు మనం ఉత్సాహంతో పనిచేయాలి.

2. శిష్యులకు మతాచరణం ముఖ్యం. వట్టినే దేవున్ని ప్రభూ ప్రభూ అని పిలిస్తే చాలదు. ఆ దేవుని చిత్తాన్ని అనగా ఆజ్ఞలను పాటించి రక్షణాన్ని పొందాలి 7,21. మన మతాచరణం పరిసయుల మతాచరణను మించిపోవాలి -6,20. మనం చిత్తశుద్ధితో దేవుని ఆజ్ఞలు పాటించాలి. అలా పాటించే నరుడు రాతి పునాది మీద కట్టిన ఇల్లులాగా స్థిరంగా నిలుస్తాడు. ఫలితాంశమేమిటంటే మాటలు చాలవు. పుణ్యక్రియలు కావాలి.

3. ఉత్థాన క్రీస్తు తోడినరుల్లో, విశేషంగా బాధలననుభవించే పేదసాదల్లో ఉంటాడు. వారిని పట్టించుకొంటే అతన్ని పట్టించుకొన్నట్లే- 25,40. చాలా మంది దేవున్ని దర్శించడానికి దూరప్రయాణం చేసి పుణ్యక్షేత్రాలకు వెళ్తూంటారు. కాని అతడు మనకు రోజు అక్కరలో ఉన్న తోడినరుల్లోనే దర్శనమిస్తుంటాడు. ఇతరులు మనకు ఏమి చేయాలని కోరుకుంటామో మనం దాన్ని ఇతరులకు చేయాలి. ఇది బంగారు సూత్రం - 7,12.

4. శిష్యులు ఒకరినొకరు క్షమిస్తుండాలి. మనం తోడివారిని క్షమించకపోతే దేవుడు మనలను క్షమించడు-18,35. దేవునికి మనమర్పించే బలుల కంటె మనం చూపే కరుణ ఎక్కువ ప్రీతి కలిగిస్తుంది - 12,7.

5. హృదయం నిర్మలంగా ఉండాలి. నరుల శరీర శుద్ధి ముఖ్యమనుకుంటారు. కాని అంతశుద్ధి ఇంకా ముఖ్యమైంది. హృదయంలో కోపం, అసూయ, కామం మొదలైన దురాలోచనలు పుడతాయి. వీటినే తర్వాత క్రియలుగా మార్చుకొంటాం. దుష్కార్యాలు చేస్తాం. కనుక మనసులో పవిత్రమైన కోరికలు పెట్టుకొని నిర్మల కార్యాలకు పూనుకొనేవాడు భక్తుడు - 15,19-20.



# పునీత ఫ్రాన్సిస్ జేవియర్ (శౌరి)

## (గత సంచిక తరువాయి భాగం)

ఫ్రాన్సిస్ శౌరి గారు గోవాలో నౌక దిగగానే దేవునికి కృతజ్ఞతలు చెల్లించేందుకు గుడికి వెళ్లి ఆ రాత్రంతా ప్రార్థనలోనే గడిపారు. ఉదయాన్నే తాను వచ్చిన పని నిమిత్తమై ఉపక్రమించారు. పేదలు, అనాథలు, వ్యాధిగ్రస్తులు, ఖైదీలు, కుష్ఠురోగులను సందర్శించి, తమ ఇంటి వారి నుండి సేకరించిన విరాళాన్ని వారికందించారు. ఫ్రాన్సిస్ గారు తరచు చేతిలో గంటపట్టుకొని కొట్టుకుంటూ వీథుల్లోకెళ్లేవారు. వారి చుట్టూ పిల్లలు పెద్దగుంపుగా మూగేవారు. వారిని గుడికి తీసుకెళ్లి విశ్వాసం గురించి ముఖ్యంగా జాపాలు నేర్పించారు. సాయంవేళల్లో బహిరంగంగా సువార్త బోధించేవారు. శ్రోతలు తమ పాపాలకై కన్నీరు కారుస్తూ గుండెలుబాదుకొని పశ్చాత్తాపపడి తమ జీవితాలు మార్చుకున్నారు.

ఫ్రాన్సీసు గారు రోగులను స్వస్థపరచే వరం కలిగిఉన్నారు. మరణోతావస్థలో ఉన్న ఒక వృద్ధ స్త్రీని విశ్వాస సంగ్రహం చెప్పి స్వస్థపరిచారు. బావిలోపడి చనిపోయిన ఒక బిడ్డను బ్రతికించారు. ఒకసారి పడవపై సముద్రంలో పయనిస్తుండగా తుఫాను చెలరేగింది. ఫ్రాన్సీసు గారు వారి సిలువను నీటిలో ముంచగా సముద్రం నెమ్మళించింది. కాని అలలతాకిడికి సిలువ స్వరూపం సముద్రంలో పడిపోయింది. ఫ్రాన్సీసు గారు ఎంతో బాధపడ్డారు. మరుసటి రోజు తీరం వెంబడి నడిచి వెళ్తుండగా ఒక పీత తన కొండ్లతో సిలువను పట్టుకొని ఒడ్డుకుచేర్చి ఫ్రాన్సీసు గారికి అందించింది.

ఫ్రాన్సిస్ గోవాలోని పోర్చుగీసు వారి మధ్య గురువుగా తన సేవలందించారు. తమిళ భాష కొంచెం నేర్చుకుని ప్రస్తుతం తమిళనాడు దక్షిణ తీరానగల 'పరవలనే' వారిని క్రైస్తవ విశ్వాసం బోధించి జ్ఞానస్నానాలనిచ్చారు. భాష బాగా రాకున్నను ఇద్దరు అనువాదకులను వెంటనిడుకొని పల్లె పల్లె తిరిగి పిల్లలు పెద్దలకు ఏసే నిజయేక దైవం రక్షకుడని బోధించి సత్యోపదేశం నేర్పించి ఆ ప్రాంతాల్లోని ప్రజల మూఢనమ్మకాలు మూఢాచారాలను ఖండించి వారికి పది ఆజ్ఞలను సోదాహరణంగా వివరించి కొద్ది సంవత్సరాల్లోనే పదిలక్షల మందికి జ్ఞానస్నానాలిచ్చి చక్కని శ్రీసభ సంఘాన్ని తయారుచేశారు. క్రైస్తవ గ్రామాల్లో గట్టి ఉపదేశికులను నియమించి క్రైస్తవుల ఆలనా పాలనా బాధ్యతల్ని పర్యవేక్షించారు. 1544లో ట్రావెన్కూరు ప్రాంతంవైపు వెళ్లి అక్కడ కూడ క్రీస్తు బోధ విన్పించి లక్షలమందికి జ్ఞానస్నాంతో దేవుని బిడ్డలయ్యే భాగ్యం కల్పించారు. 1545 జనవరిలో కొచ్చిన్ పరిసర ప్రాంతాల్లో సువార్తా ప్రచారం చేస్తున్నప్పుడు ఒక విదేశీయాత్రికుని ద్వారా మలక్కాదీవులు మత బోధకు అనువైన ప్రదేశమని గ్రహించారు. పిదప మైలాపూరులో గల అపోస్తలులుడైన పునీత తోమాసు వారి కొండను వధస్థలంను దర్శించి అక్కడ నాలుగు నెలలపాటు ఏకాంతంగా తపస్సు చేసి, ప్రభుదీవెనలు సమృద్ధిగా పొంది 1545 సెప్టెంబరులో మలక్కాదీవులకు ఫ్రాన్సిస్ ప్రయాణమయ్యారు.

సుగంధ ద్రవ్యాలకు నిలయమైన మలక్కా తదితర దీవుల్లో క్రీస్తు వాక్యాన్ని బోధించి వెయ్యిమందికి పైగా జ్ఞానస్నానమిచ్చారు. మత ప్రచారానికై అక్కడకు మరో ఇద్దరు యేసుసభ గురువుల్ని రప్పించారు. అక్కడ ఉన్న సమయంలో 'అంజిరో' అను జపాన్ దేశీయుని ద్వారా జపాను దేశాన్ని గూర్చి విని అక్కడకు వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. దానికి ముందుగా గోవా చేరుకుని భారతదేశ యేసు సభ గురువులకు సూచనలిచ్చి క్రొత్తగా వచ్చిన గురువులను వివిధ ప్రాంతాలకు పంపి 1549లో జపాన్‌కు ప్రయాణమయ్యారు.

సముద్ర మార్గంలో పలు ఇబ్బందులపాలై మలక్కా చేరుకొని అటునుండి ఒక సముద్రపు దొంగకు చెందిన పడవను అద్దెకు తీసికొని 1549 ఆగస్టు 15న జపాన్ చేరుకున్నారు. ముందుగా తన మిత్రుడు 'అంజిరో'ను కలసి అతని సహాయంతో స్థానిక రాకుమారుని దర్శించి క్రైస్తవ మతాన్ని బోధింప అనుమతి పొందారు. జపాన్‌లోని కగోషియాలోను ఆ ప్రక్క దీవి హిరాడోలో క్రీస్తు వేదాన్ని విన్పించి కొన్ని వందలమందికి జ్ఞానస్నానమిచ్చారు. జపాన్‌లో పెద్ద నగరమైన 'యమగుచి' వెళ్లారు. అక్కడి రాజును సందర్శించి అతనికి వేదం బోధించాలని కలలుకన్నారు. కాని అనుమతి లభింపలేదు. అందుకు ఒక ఉపాయం ఆలోచించి ఫ్రాన్సీస్‌గారే ఒక రాజు వేషధారియై మేలు జాతి గుర్రాలను కొని, కండ్లు చెదరే సిల్కు బంగారు వస్త్రాలను ధరించి మంది మర్బాలంతో 'యమగుచి' పట్నం చేరుకున్నారు. అంతకు ముందు అనుమతి లభించని ఫ్రాన్సీసు కల్పించుకున్న తన వైభవంతో రాజు సిబ్బందిని సమ్మోహనపరచగా వారు రాచ మర్యాదలతో ఘనస్వాగతం పలికి తమ చక్రవర్తి యొద్దకు తోడ్కొని పోయారు. ఫ్రాన్సీస్ అంతట ఆ చక్రవర్తికి గడియారం, చక్కని వాయిద్యాలను, అద్దాలను, మేలిమి వస్త్రాలను కానుకగా ఇచ్చాడు. అటు తరువాత పోర్చుగల్ రాజుకు 3వ పౌలు, 3వ జూలియన్ పోపుగారి నుండి వచ్చిన రాయబారిగా తన అధికార ధృవ పత్రాలను సమర్పించారు. దానితో చక్రవర్తి క్రైస్తవ సువార్తీకులకు తన రాజ్యంలో మత ప్రబోధం చేయ హక్కును ప్రసాదించాడు. గురువుల నివాసానికి ఒక ఆశ్రమం కూడ ఉచితంగా ఇచ్చాడు. యమగుచి నగరంలో ఫ్రాన్సీస్ ఆరు మాసాలు వాక్యపరిచర్య చేసి అయిదువందల మందికి బప్తిస్మమిచ్చారు. సామాన్యులలో సామాన్యునిగా ధనవంతులలో ధనవంతునిగా రాజు వద్ద ప్రతినిధిగా ప్రవర్తించి కార్య దీక్షతో పట్టుదలతో క్రీస్తు రాజ్య విస్తరణ గావించి తానొక పునీతునిగా తీర్చిదిద్దుకున్నారు.

ఇక ఫ్రాన్సీసు దృష్టి చైనా దేశంపైకి మళ్లింది. "మీ మతం నిజమైన మతం అయితే ఇంకా ఎందుకు మా చైనా దేశంలో అడుగుపెట్టలేద"ని చైనీయులు కొందరడిగినందున తానందుకు ప్రతిస్పందించి చైనాకు తప్పక వెళ్లాలనుకున్నారు. ముందుగా కొన్ని పనులు చక్కబెట్టేందుకు భారత్‌కు తిరిగివచ్చారు. కొన్ని ఆత్మలనైనా రక్షించాలని 1552 ఏప్రిల్‌లో ఫ్రాన్సీస్ భారత్‌ను వీడి సాన్సియాన్ ద్వీపం చేరుకున్నారు. అక్కడ అక్రమ రవాణాదారులను మంచి చేసుకొని తనను చైనా తీసుకు వెళ్లమని డబ్బు ఆశచూపినా ఫలితం దక్కలేదు. ఒకడైతే డబ్బుతీసుకొని పత్తాలేకుండా పోయాడుకూడ. తనకు చైనా వెళ్లి క్రీస్తును బోధించే అదృష్టం లేదేయని చింతించారు. ఫ్రాన్సీస్ జ్వరపీడితుడై 1552 నవంబరు 21న మంచానపడ్డాడు. అంతోనియో అనే చైనా క్రైస్తవ సేవకుడొకరు శౌరివారికి సపర్యలు చేసి వారి చివరి రోజుల్లో శ్రద్ధగా కనిపెట్టుకున్నాడు. నవంబరు 28న కోమా అనగా అపస్మారక స్థితిలోకి వెళ్లారు. మళ్లీ డిసెంబరు 1న తెలివిలోకి వచ్చి దైవ ప్రార్థనలో గడిపి డిసెంబరు 3న ప్రభువు నందు నిద్రించారు. ఫ్రాన్సీస్ దేహాన్ని ఆ సాన్సియాన్ దీవిలోనే సమాధి చేశారు. ఈనాటికి చెక్కుచెదరని వారి మృతదేహాన్ని మలక్కాకు అక్కడి నుండి గోవాకు తీసుకొని వచ్చి దేవాలయంలో భద్రపరిచారు.

గోవా దేవాలయంలో వారి భౌతిక శరీరం శిథిలం కాకుండా తాజాగా ఉండింది. క్రీ॥శ॥ 1622లో 15వ గ్రెగోరి పోపుగారు శౌరి వారిని పునీతులుగా ప్రకటించారు. భారత దేశంలో సువార్తా ప్రచారకులకు పాలక పునీతులు వీరే. ఇండియా, జపాన్, చైనా, ఆస్ట్రేలియా పాలక పోషకులు వీరే.

**"నేను చెప్పినట్లు ధైర్యస్థైర్యములు**
**అవలంబింపుము.**
**నిర్భయముగా నిస్సంశయముగా ప్రవర్తింపుము.**
**నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన**
**ప్రభువు ఎల్లవేళల నీకు తోడైయుందును"**
**(యెహోషువ 1,9)**

## ప్రార్థనాంజలి ప్రార్థన పుస్తకము




ఈ ప్రార్థనా పుస్తకము కుటుంబంలోని ఒక అమూల్య నిధిగా పరిగణించి దీనిని ఉపయోగించుకొని, ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం కృషి చేయండి. ఇందులోని మొదటి భాగంలో అందరు నేర్చుకోవాల్సిన ప్రాథమిక ప్రార్థనలున్నాయి. రెండవ భాగంలో, విశ్వాసులందరు తెలుసుకోవాల్సిన విశ్వాస సత్యాలు కనిపిస్తాయి. ఈ సత్యాలను అందరు శ్రద్ధగా చదివి నేర్చుకోవాలి. మూడవ భాగంలో వివిధ సందర్భాల కొరకు ప్రార్థనలు కలవు. ప్రతిదినం కుటుంబంలో ప్రార్థించాల్సిన ప్రార్థనలు నాలుగవ భాగంలో ఉన్నాయి. తపస్సు కాలంలోని శుక్రవారాల్లో సిలువ మార్గము చెప్పడానికి వీలుగా ఐదవ భాగంలో సిలువ మార్గం ముద్రించడం జరిగింది. ఈ పుస్తకాన్ని మీ ఆత్మీయ మిత్రునిగా భావించి ఎల్లప్పుడూ ప్రార్థనా శక్తితో జీవించే అలవాటును స్వంతం చేసుకోండి.

**ప్రతులకు మమ్ములను సంప్రదించండి.**

# శుభవచనం బైబిల్ క్విజ్

**యిర్మీయా గ్రంథము 27-52 అధ్యాయాలు**

పేరు ............................ఇంటి పేరు.......................విచారణ ..............................

**I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** ఫోన్ నెంబర్.................................

1) అపుడు వారు నా ....................................... నేను వారికి ...................................నగుదును.

2) మీ ............................................................... నేను సంరక్షింతును.

3) ప్రభువుతో ......................................................................... నిబంధనము చేసికొందము.

4) ఐనను ........................................................... నేను వారిని విడనాడలేదు.

5) నీవు మాత్రమెచటికి వెళ్ళినను ..............................................బ్రతికెదవు.

6) సర్వశక్తిమంతుడైన ........................................................ దేవుడు ఇట్లనుచున్నాడు.

7) ఐనను వారి ................................................ నాకు తెలియును.

8)...................................................... నాకా లేఖను చదివి విన్పించెను.

9)....................................... దేశము నుండి నేను వారిని తోడ్కొని వత్తును.

10) నేను నా ప్రజలకు చెర ............................... దయచేసి వారిపై .......................... చూపెదను.

11) నీ ..................................................... బ్రతికి బయట పడవచ్చును.

12) ఆ దినమున ................................................ నేను నిన్ను కాపాడుదును.

13) .................................................. గ్రామమున నున్న నా పొలమును కొనుము.

14) నేనీ నగరమును .................................................... రాజునకు ఒప్పగింతును.

15) దారిలో.............................................. చెంతనున్న కింహాము నొద్ద విడిది చేసిరి.

16) నా సేవకుడైన ..........................................! మీరు ...............................................

17) నేను సకల జనులకును .................................................... ప్రభుడను.

18) నేను .................................................. నిబంధనము చేసికొంటిని.

19) ...................................................... ప్రభువు కార్యమును నెరవేర్చనివాడు శాపగ్రస్తుడు అగును.

20) సర్వశక్తిమంతుడైన ప్రభువని అతనికి ......................................... .

21) ఈ దూరదేశమున మీ ......................................................... నన్ను స్మరించుకొనుడు.

22) నేను మిమ్ము ...................................................... నుండి విడిపింతును.

23) నేను మీకకు ............................................. భవిష్యత్తును నిశ్చయించితిని.

24) ................................................................... పూజింపకుడు.

25) ఇది సర్వశక్తిమంతుడైన ....................................................... రోజు

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ ఫిబ్రవరి నెల 15వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: విలాప గీతములు 1-5 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

1. “మీరు పరివర్తన చెంది చిన్నబిడ్డలవలె రూపొందిననే తప్ప పరలోకరాజ్యమున ప్రవేశింపరని మీతో వక్కాణించుచున్నాను” (మత్తయి 18,3). 2. “ప్రభుడను, బోధకుడను అయిన నేను మీ పాదములు కడిగినట్లే మీరు కూడ ఒకరి పాదములు మరియొకరు కడుగవలయును” (యోహాను 13,14). సేవాభావములో ఎదగాలని తెలిపే ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.



**పేరు:..................................వయస్సు........తరగతి........స్థలం.................**

**సూచన :**

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ ఫిబ్రవరి నెల 15వ తేదీలోపు మాకు పంపించాలి.




# పవిత్రత

నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరు ఏదో సాధించాలని తమకంటూ ఒక ప్రత్యేకత ప్రాముఖ్యత ఉండాలని, అందరికంటే గొప్పగా, ఉన్నత స్థాయిలో ఓ విశిష్ట వ్యక్తిగా జీవించాలని ఆశపడుతున్నారు. మరి క్రైస్తవులైనటువంటి మనం ఈ యవ్వనదశలో దేని కోసం ప్రాయసపడుతున్నామని ఆత్మ పరిశీలన గావించుకోవాలి.

లూకా15,8-10 వచనాలలో పొగొట్టుకొన్న నాణము యొక్క ఉపమానము గురించి మనం చదువుతున్నాము. పునీత అంబ్రోసుగారు ఈ పై చెప్పబడిన వచన భాగానికి ఈ విధముగా వాఖ్యానిస్తున్నారు. "పది వెండి నాణములున్న స్త్రీ, తాను పోగొట్టుకున్న నాణెయే "పవిత్రత". మరి దానిని తిరిగి పొందుకున్న తరువాత ఆమె ఎంతో ఆనందించింది.

మనమందరం పవిత్రులుగా జీవించుటకు ఆహ్వానింపబడియున్నాము. మరి మనం పవిత్రులుగా ఎందుకు జీవించాలి అనే అంశంపై ధ్యానించుదాం.

1. మొదటిగా పవిత్రత అనేది ఓ వ్యక్తి తన జీవితంలో తాను సొంతం చేసుకొనే శక్తి లేదా అతి పెద్ద ఆయుధం. 1 పేతురు 1,15-16 వచనాలు ఇలా సెలవిస్తుంది. "మిమ్ము పిలిచిన దేవుడు పవిత్రుడు. కనుక మీ ప్రవర్తన యందు మీరును పవిత్రులై ఉండుడు. నేను పవిత్రుడను కనుక మీరు పవిత్రులై ఉండుడు". దేవుడు పవిత్రుడు కనుక మనం కూడా పవిత్రులుగా జీవించుటకు పిలువబడ్డాము.

2. రెండవదిగ, మనం అపవిత్రముగా ఉండే మన దేవుడు మనల్ని విడనాడి దూరముగా వెడలిపోవును. ద్వితీయోపదేశకాండము 23,14 "మీ ప్రభువైన దేవుడు

మిమ్ము కాపాడుటకును శత్రువులను మీకు పట్టిఇచ్చుటకును శిబిరమున సంచరించుచుండును. కనుక మీ శిబిరము శుద్ధముగానుండవలయును. మీ విడిదిపట్టు అశుభ్రముగా నుండెనేని ఆయన మిమ్ము విడనాడి వెడలిపోవును. హెబ్రీయులకు వ్రాయబడిన లేఖ 12,14వ వచనములో కూడా ప్రభువు ఇలా సెలవిస్తున్నారు. "తోటి ప్రజలతో ప్రశాంత జీవితమునకై ప్రయత్నింపుడు. పవిత్రయైన జీవితమును గుడుపుటకై యత్నింపుడు. అది లేక ఎవరును ప్రభువును దర్శింపలేరు.

3. మూడవదిగా, మత్తయి సువార్త 5,8. "నిర్మల హృదయులు ధన్యులు వారు దేవుని దర్శింతురు. మన జీవితాలలో అద్భుతాలు జరగాలంటే మనం పవిత్రంగా ఉండాలి. మన హృదయాలు నిర్మలంగా ఉంటే సైతాను మనల్ని ఓడించలేడు. సోలోమోను జ్ఞానగ్రంథము 5,19. "తన పావిత్ర్యమును గెలువరాని డాలుగాను ధరించి కఠోరకోపమును ఖడ్గముగా నూరుకొనును".

పవిత్రత ప్రతి క్రైస్తవుని జీవితములో దృఢయైన డాలువంటిది. మనం స్వీకరించినది పవిత్రమైన ఆత్మకాని, అపవిత్రమైన ఆత్మను కాదు. కావున, పౌలుగారు చెప్పిన విధముగా, "మనం దేవుని ఆత్మను విచారమున ఉంచకుండ పవిత్రముగా జీవించుటకు" ప్రాయసపడుదాం. ప్రేమతో మనల్ని ప్రేమించిన దేవున్ని ప్రేమిస్తు పవిత్రంగా జీవించుటకు కావల్సిన అనుగ్రహముల కోసం ప్రార్థించుదాం.

## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త

2021 బైబిల్ క్విజ్ సిరీస్‌ను మనం పూర్తి చేసుకున్నాము. ఇక జనవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభిస్తున్నాము.

1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.

2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/-లు, రెండవ బహుమతి రూ॥ 8,000/-లు, మూడవ బహుమతి రూ. 6,000/- సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**

# బైబిల్ దృశ్యమాలిక


మీరు దొంగలు.
మా రాజు గారి వెండి పళ్ళెం దొంగిలించారు.
మీరు ఏమంటున్నారు?
మీలో వెండి పళ్ళెం దొంగిలించింది ఎవరు?
వెండి పళ్ళెం బెంజమిన్ సంచిలో ఉంది
ఏయ్ నడువ్!
!!!!
?
జోసఫ్ తన అన్నలతో....
మీరు నేరస్తులు
!
మేము నిర్దోషులం. అయినా మీరు విధించే శిక్షకు సిద్ధంగా ఉన్నాము.


మీరందరూ నేరస్తులు కారు. నా పళ్ళెం ఎవరి దగ్గర ఉందో వారే నేరస్తులు. అతనే బెంజిమన్.
మా తండ్రి వృద్ధుడు. ఇతను కనిపించక పోతే మరణిస్తాడు. నన్ను బంధించండి.
!?
మనం జోసఫ్‌ను అమ్మినందుకు ఇది శిక్ష
!
మనం దుర్మార్గంతా తమ్ముణ్ణి అమ్మివేసాం..!
జోసఫ్ తన దు:ఖం ఆపుకోలేక పోయాడు.
తమ్ముడూ! నేను నీ అన్న జోపఫ్ ని
!
!!!!!
అన్నలారా! నన్ను గుర్తించలేదా? మీ తమ్ముడు జోసఫ్‌ని నేను. ఎందర్నో కాలపాడటానికి దేవుడు నన్ను ఇక్కడికి పంపాడు.


మీరు వెళ్ళి నాన్నను తీసుకురండి. ఇంకా ఐదు సంవత్సరాలు కరువు ఉంటుంది.
జోసఫ్ అన్నలను కౌగలించుకున్నాడు.
అన్నలారా! బాధపడకండి
నన్ను క్షమించు జోసఫ్...!
!!!
ఫరో చక్రవర్తి జోసఫ్‌ను పిలిచి అతని కుటుంబం గురించి అడిగాడు.
!!
మన రథములను పంపి నీ ప్రజలను ఇక్కడకు రప్పించు ఈ ఐగుప్తులో వారికి స్థానం ఇస్తున్నాను.

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**యిర్మీయా గ్రంథము 1-26 అధ్యాయాలు**

1) రక్షింతును (15,20)
2) రక్షించినచో, సంపూర్ణ (17,14)
3) దీనులైన పీడితులకు (22,16)
4) నీతి న్యాయములు (23,5)
5) ఆశ్రయణీయుడవు (17,17)
6) ఆధారపడువాడు (17,5)
7) హృదయమునకు (15,16)
8) తప్పును (3,13)
9) సియోను (6,2)
10) నీతి న్యాయములతోను (9,24)
11) పూర్ణ హృదయముతో (24,7)
12) భూమ్యాకాశముల (23,24)
13) ప్రజ్ఞతో (10,12)
14) రంగు రంగుల (12,9)
15) స్వయముగా (14,22)
16) మార్గములను, క్రియలను (26,13)
17) నేగేబు (13,19)
18) నిబంధనపు షరతులను (11,6)
19) వంచనమునకు (8,10)
20) అనాథలను, వితంతువులను (7,6)
21) గుండెను, పశ్చాత్తాప (5,3)
22) తోడుగా (1,19)
23) మాలిన్యమును రక్షణమును (4,14)
24) షిలోకు (7,12)
25) మాతృదేశమునకు (23,3)

**వచ్చే నెల పాఠ్యాంశం: విలాపగీతము 1-5 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/-

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/-

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/-

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల - 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com